## కార్యక్రమములు

ప్రతి నిత్యము భక్తి గీతాలు, భజన, లలితా పారాయణము,
సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడును.

ఆలయములో నిర్వహించబడు ఉభయదాతల పూజలు, కుంకుమపూజలు,
కార్యక్రమములలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ ఆఫీసునందు సంప్రదించగలరు.

పై కార్యక్రమములలో యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు
స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.



విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి

ఇట్లు

**విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత**
**అంబికా దేవి దైవ సన్నిధానం ట్రస్ట్**

ఇండస్ట్రియల్ ఎస్టేట్, సత్రంపాడు ఏలూరు - 7
సెల్ : 93923 23499
ఫోన్ : 08812 - 223988



అంబికా దేవి

కొలిచే భక్తులకు
**అంబికాదేవి**
**భిక్ష**
**ఆంజనేయస్వామి**
**రక్ష**



వీరాంజనేయస్వామి




**అమ్మనూ మరచిపోలేము..**
**అంబికానూ మరచిపోలేము**

భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది
**అంబికా**
**దర్బార్ బత్తి**

శ్రీరస్తు
శ్రీలక్ష్మీ గణపతయే నమః

అవిఘ్నమస్తు
అంబికా దేవ్యైనమః

శుభమస్తు
ఓం శ్రీ మాత్రే నమః




# శ్రీ సర్వధారి నామ సం॥ తృతీయ శరన్నవరాత్రి మహోత్సవ

## ఆహ్వానము

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ సర్వధారినామ సం॥ ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి దశమి వరకు అనగా
ది.30-09-08 మంగళవారం నుండి ది.09-10-08 గురువారం వరకు
సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో వేంచేసియున్న శ్రీ అంబికాదేవి దైవ సన్నిధానమునందు

## శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవములు

అత్యంత వైభవముగా జరిపించబడును.

**నిత్య పూజా కార్యక్రమములు:** ప్రతి నిత్యము అమ్మవారికి విశేష అలంకరణ, శ్రీ చక్రార్చన, గోపూజ, సహస్రనామార్చన, కుంకుమపూజలు జరుగును.

ప్రతిరోజు ఉ॥గం॥5-30 ని॥లకు ఉభయదాతలచే పూజా కార్యక్రమములు. ఉ॥గం॥ 6-30 ని॥ల నుండి 11-30 ని॥ల వరకు సామూహిక సహస్ర కుంకుమార్చనలు నిర్వహించబడును.



# అమ్మవారి అవతారములు

ది. 30-9-08 మంగళవారము ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి

## శ్రీ స్వర్ణకవచాలంకృత అంబికాదేవి

ఈ అమ్మవారిని దర్శించిన వారికి సకలాభీష్ట సిద్ధి కలుగును.



ది. 1-10-08 బుధవారము ఆశ్వీయుజ శుద్ధ విదియ

## శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి

ఈ అమ్మవారిని దర్శించిన వారికి సత్సంతాన ప్రాప్తి వంశాభివృద్ధి, కుటుంబసౌఖ్యము కలుగును.



ది. 2-10-08 గురువారము ఆశ్వీయుజ శుద్ధ తదియ

## శ్రీ గాయత్రీ దేవి

ఈ అమ్మవారిని దర్శించిన, పూజించిన, వేదమాత వలన సంపూర్ణ ఆరోగ్యము, జ్ఞానసిద్ధి కలుగును.



ది. 3-10-08 శుక్రవారము ఆశ్వీయుజ శుద్ధ చవితి

## శ్రీ అన్నపూర్ణా దేవి

ఈ అమ్మవారిని దర్శించి అర్చన చేసిన వారి గృహములలో అన్న, వస్త్రములకు లోటు ఉండదు, సుభిక్షత కలుగును.



ది. 4-10-08 స్థిరవారము ఆశ్వీయుజ శుద్ధ పంచమి

## శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి

ఈ అమ్మవారిని దర్శించిన వారికి గృహములందు నిత్య శుభకార్యములు, కార్యసిద్ధి కలిగి, శత్రుపీడ, నరఘోష నివారణ జరిగి శుభకరముగా ఉండును.



ది. 5-10-08 ఆదివారము ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి

## శ్రీ మహాలక్ష్మీ దేవి

ఈ అమ్మవారిని అర్చించి దర్శించిన వారికి వృత్తి, వ్యాపార, వాణిజ్యములందు అభివృద్ధి కలిగి ధన, కనక, వస్తు, వాహనాది అష్ట ఐశ్వర్యములు కలుగును.



ది. 6-10-08 సోమవారము ఆశ్వీయుజ శుద్ధ సప్తమి

## శ్రీ సరస్వతీ దేవి (మూలానక్షత్రము)

ఈ అమ్మవారిని అర్చించి దర్శించిన విద్యార్థులకు సకల విద్యాసిద్ధి, జ్ఞాన సిద్ధి కలుగును.

ఉ॥ గం॥ 10ల నుండి మూలా నక్షత్ర సందర్భముగా విద్యార్థినీ, విద్యార్థులచే సామూహిక పూజలు జరిపించబడును



ది. 7-10-08 మంగళవారము

## శ్రీ దుర్గా దేవి ఆశ్వీయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి)

ఈ అమ్మవారిని దర్శించిన అఖండ సౌభాగ్యములు కలిగి దీర్ఘ సౌమాంగళ్యము కలుగును.

ఉ॥ గం॥ 10ల నుండి దుర్గాష్టమి సందర్భముగా ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చనలు జరిపించబడును.



ది. 8-10-08 బుధవారము ఆశ్వీయుజ శుద్ధ నవమి (మహర్నవమి)

## శ్రీ మహిషాసురమర్దిని దేవి

ఈ అమ్మవారిని దర్శించిన దుష్టగ్రహ పీడ, దుష్ట ప్రయోగములు. శత్రునాశనము తొలగి సుఖముగా నుండును

ఉ॥ గం॥ 10ల నుండి మహర్నవమి సందర్భముగా వివాహముకాని కన్యలచే సామూహిక కుంకుమార్చనలు జరిపించబడును.



ది. 9-10-08 గురువారము
ఆశ్వీయుజ శుద్ధ దశమి (విజయదశమి)

## శ్రీ రాజరాజేశ్వరీ దేవి

ఈ అమ్మవారిని దర్శించిన వారికి సకల కార్యములందు విజయము చేకూరి సంతోషముతో ఉందురు.